జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



మహబూబాబాద్
వారం 17-4-2026 పేజీలు : 8

**మహబూబాబాద్, ఏప్రిల్ 17 :**

చిన్నారులు, గర్భిణులు, బాలింతల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారంపై అవగాహన కార్యక్రమాలు ఉత్సాహంగా సాగుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం రెండుసార్లు పోషకాహారంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. అందులో భాగంగా 8వ పోషణ్ పక్వాడ కార్యక్రమం జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషకాహార విలువలు, పౌష్టికాహారంపై అవగాహన కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. ప్రతి సంవత్సరం ఒక ప్రత్యేక థీమ్‌తో నిర్వహించే పోషణ్ పక్వాడ కార్యక్రమాలు జిల్లాలో ఈనెల 23 వరకు కొనసాగనున్నాయి. ఈసారి 'శిశువు జీవితంలో తొలి ఆరు సంవత్సరాల్లో మెదడు వికాసాన్ని ప్రోత్సహించడం' నినాదంతో పోషణ్ పక్వాడ కొనసాగుతోంది. పోషణ్ పక్వాడ ద్వారా తల్లి, శిశు పోషణ, మెదడు అభివృద్ధికి ప్రారంభ ప్రేరణ పుట్టిన నాటి నుంచి మూడు సంవత్సరాల వరకు ఉంటుంది. మూడు నుంచి ఆరు సంవత్సరాల వరకు బాల్యం ఆరంభ దశగా ఆటల ఆధారిత విద్య, స్క్రీన్ టైం తగ్గించడంలో తల్లిదండ్రులు, సమాజం పాత్ర, బలమైన అంగన్‌వాడీల కోసం సమాజ మద్దతును పెంపొందించడం, కుటుంబాలు, సమాజాల్లో అవగాహన పెంపు, మెదడు అభివృద్ధి, శారీరక వృద్ధికి ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను ప్రోత్సహించడం వంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.



# చిన్నారుల ఆరోగ్యమే లక్ష్యంగా..



## అర్హులందరికి విబిజి రామ్ జీ జాబ్ కార్డులు అందించాలి

**- సిపిఎం మండల కార్యదర్శి మధు**

బయ్యారం,ఏప్రిల్ 17. ప్రజా జ్యోతిః
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం జగ్గుతండ పంచాయతీలో తురుకొనికుంటలో జరుగుతున్న విబిజి రామ్ జీ పనులను సిపిఎం పార్టీ బయ్యారం మండలం కమిటీ నాయకులు సందర్శించారు..ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి నంబూరు మధు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని పేదమధ్యతరగతి,వ్యవసాయ కూలీలు,రైతులు...

మిగతా 2లో...

# దాహం తీర్చని చేతి పంపులు

## కనుమరుగు అవుతున్న చేతి పంపులు

## ప్రభుత్వ లక్షల సొమ్ము వృథా.. పట్టించుకోని సంబంధిత అధికారులు



కొత్తగూడ ఏప్రిల్ 17 ప్రజాజ్యోతిః
ఒకప్పుడు పల్లెల్లో ఎక్కడ చూసినా గటగటలాడే చేతి పంపులే కనిపించేవి. బాటసారులు, ప్రయాణికులు ఎండవేళల్లో సేద తీరాలన్నా, దాహం తీర్చుకోవాలన్నా ఈ చేతి పంపులే వారికి ప్రధాన ఆధారం. కానీ నేడు పరిస్థితి తలకిందులైంది. నాడు ప్రజల దాహం తీర్చిన ఆ పంపులన్నీ నేడు నిరాదరణకు గురై మోడువారి కనిపిస్తున్నాయి.ప్రజల తాగునీటి అవసరాల కోసం ప్రభుత్వం లక్షలాది రూపాయలు వెచ్చించి గ్రామాల్లోని వీధి వీధినా చేతి పంపులను ఏర్పాటు చేసింది. అయితే సరైన నిర్వహణ లేకపోవడం, చిన్నపాటి మరమ్మతులకు గురైనప్పుడు వాటిని పట్టించుకునే నాథుడు కరువవడంతో ఇవన్నీ ఇప్పుడు తుప్పు పట్టి పనికిరాకుండా పోయాయి. కొన్నిచోట్ల భూగర్భ జల మట్టం తగ్గడం వల్ల నీరు రావడం లేదు,

మిగతా 4లో...

# ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

**తెలంగాణ ఉద్యోగుల జేఏసీ డిమాండ్**



**తొర్రూరు, ఏప్రిల్ 17 ( ప్రజా జ్యోతి ):**
ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈ రోజు తెలంగాణ ఎంప్లాయిస్ టీచర్స్ , పెన్షనర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీజీఈ జేఏసీ) పిలుపులో భాగంగా తొర్రూర్ డివిజన్ ఆర్డీవో గణేష్ కు వినతిపత్రం అందించడం జరిగిందని జేఏసీ ప్రతినిధులు తెలిపారు. ఉద్యోగుల డిమాండ్ల పరిష్కారమే లక్ష్యంగా టీజీఈజేఏసీ ప్రకటించిన కార్యచరణలో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో స్థానిక తహసీల్దార్ కు వినతిపత్రం సమర్పించిన అనంతరం వారు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్రంలో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల సమస్యలను సత్వరం పరిష్కరించాలని కోరారు. టీజీఈ జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి , సెక్రటరీ జనరల్ వొడ్నాల రాజశేఖర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్ళిన అనేక సమస్యలలో కొన్ని సమస్యలు పరిష్కారమైనప్పటికీ ఇంకా అనేక సమస్యలు, నేటికి పెండింగ్‌లోనే ఉన్నాయని అవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయాన్ని వివిధ రూపాలలో సీఎస్, ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని, పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని, న్యాయబద్ధమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలని వారు కోరారు. జూన్ 2వ తేదీ నాటికి ప్రభుత్వ ఉద్యోగులకు పీఆర్సీ ప్రకటించాలని తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ మండల ప్రతినిధులు అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తమ కార్యాచరణ ఉంటుందన్నారు. 2026 జూన్ 2వ తేదీ నాటికి పీఆర్సీ అమలుతో పాటు పెండింగులో ఉన్న ఐదు డీఏలను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రిటైర్డ్ ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ బిల్స్ అన్నీ క్లియర్ చేయాలని, అలాగే రిటైర్డ్ ఉద్యోగులతో పాటు ప్రభుత్వ ఉద్యోగులకు హెల్త్ కార్డ్స్ జారీ చేసి తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ విధానంను పునరుద్ధరించాలని, కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 2004 సెప్టెంబర్ 1వ తేదీకి ముందు నోటిఫికేషన్ వేసి తర్వాత నియామకమైన ఉద్యోగులకు వెంటనే ఓపీఎస్ విధానమును అమలు చేయాలని కోరారు. గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం 61 సంవత్సరాలు నిండిన వీఆర్ఏల వారసుల ఉద్యోగ నియామక సమస్యను సత్వరం పరిష్కరించాలని కోరారు. అలాగే ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. త్వరలో జనాభా లెక్కల కార్యక్రమం ఉన్నందున ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన సాధారణ బదిలీలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా అధ్యక్షులు జంజిరాల నాగరాజు, తహసిల్దార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు అనిల్ , తపస్ జిల్లా బాధ్యులు బింగోని బాలరాజు, ఎనగాండ్ల నాగిరెడ్డి, భోగ నవత, పులుగుజ్జ యాకయ్య, తొర్రూరు మండల అధ్యక్షులు మెరుగు రమేష్, దంతాలపల్లి మండల ప్రధాన కార్యదర్శి అమరగొండ మహేందర్, గౌరవ అధ్యక్షులు తెమడ హరిబాబు, నెల్లికుదురు మండలం ప్రధాన కార్యదర్శి చెన్నోజు కళ్యాణ్,తాసిల్దారుల సంఘం మానుకోట జిల్లా అధ్యక్షులు కె అనిల్ కుమార్, రెవిన్యూ డివిజన్ కార్యాలయం సిబ్బంది విక్రం, వెంకటేష్,అనిల్, నవీన్ అధ్యాపకుల సంఘం జిల్లా అధ్యక్షులు అనుమల సుధాకర్ , లాడే మహేందర్, అశోక్ మాలి, నరసయ్య, కక్కర్ల రామ్మూర్తి, పొన్నోజు అశోక్ జిపిఓల సంఘం మండల అధ్యక్షులు బండి విజయ్ కుమార్ , రవి, నారాయణ, జానీ వెంకన్న, అచ్చయ్య, సుధాకర్, రమేష్,లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల పిఆర్సి పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని తహశీల్దార్ కు వినతి

**బయ్యారం,,ఏప్రిల్ 17. ప్రజా జ్యోతి:**
తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల జేఏసీ పిలుపుమేరకు శుక్రవారం పిఆర్ పియు టిఎస్ బయ్యారం మండల శాఖ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముందు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపి మండల తహశీల్దార్ నాగరాజు కీ వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పిఆర్ టియు టిఎస్ బయ్యారం మండల అధ్యక్షులు మోహన్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగ,ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లును వెంటనే



చెల్లించాలని,పిఆర్సి తక్షణమే అమలు చేయాలని, పెండింగ్ డిఏలను మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నీలం శ్రీనివాస్,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షురాలు గాయత్రి, జిల్లా కార్యదర్శి సుధాకర్,మండల కార్యదర్శి సునీత,పల్లవి,రామారావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలి

**నర్సింహులపేట,ఏప్రిల్17(ప్రజా జ్యోతి):**
దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని,సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపిఎస్ విధానాన్ని అమలుపరచాలని నర్సింహులపేట తెలంగాణ ఉద్యోగ గెజిటెడ్ అధికారులు మరియు ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో చైర్మన్ ఎర్ర పూర్ణ చందర్,విష్ణువర్ధన్ రెడ్డి,క్రాంతి కుమార్,కొండ సంజీవ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సమస్యలు పరిష్కరించాలని కోరుతూ.. రెవిన్యూ కార్యాలయంలో తహశీల్దార్ రమేష్ బాబు కు భోజన విరామ సమయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ.. దీర్ఘకాలికంగా



పెండింగ్లో ఉన్న నాలుగు ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కరించాలని, 13వేల కోట్ల రూపాయల పెండింగ్ బిల్లులను ఏక మొత్తంలో విడుదల చేసి ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని,పెన్షనర్లకు ఇవ్వాల్సిన హామీ ప్రకారం ఆరోగ్య కార్డులను కూడా ప్రకటించి డిమాండ్ల నెరవేర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు వెంకటేశ్వర్లు,సుధాకర్,యాకూబ్‌పాషా,రమేష్,రాధిక,కిరణ్,అఖిల్ శేఖర్,మోహన్,శ్రీనివాస్, మహిపాల్,బాలాజీ తదితరులు ఉన్నారు.

## అర్హులందరికి విబిజి రామ్ జీ జాబ్ కార్డులు అందించాలి

**-సిపిఎం మండల కార్యదర్శి మధు**



**బయ్యారం,ఏప్రిల్ 17. ప్రజా జ్యోతి:**
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం జగ్గుతండ పంచాయతీలో తురుకొనికుంటలో జరుగుతున్న విబిజి రామ్ జీ పనులను సిపిఎం పార్టీ బయ్యారం మండలం కమిటీ నాయకులు సందర్శించారు.. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి నంబూరు మధు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని పేదమధ్యతరగతి,వ్యవసాయ కూలీలు,రైతులు పట్టణ ప్రాంతాలకు వలసలు తగ్గించడానికి నాటి వామపక్షా పార్టీల పోరాట ఫలితంగా జాతీయ ఉపాధి హామీ పథకాన్ని తీసుకురావడం జరిగిందని,ప్రతి వ్యక్తికి కనీసం 200 రోజుల పని దినాలు కల్పించాలని,పని జరిగే ప్రదేశాల్లో సేద తిరడానికి టెంటు,త్రాగునీరు,ఏదైనా ప్రమాదం జరిగితే వైద్య సదుపాయం కొరకు మెడికల్ కిట్టు ఏర్పాటు చేయాలన్నారు. ఇవన్నీ విబిజి రామ్ పథకంలో ఉన్నప్పటికీ మండల వ్యాప్తంగా జరుగుతున్న పని ప్రదేశాల్లో ఎలాంటి సౌకర్యాలు లేకుండా గతంలో మస్టర్ ద్వారా హాజరు వేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం పని జరుగుతున్న ప్రదేశంలో రెండు ఫోటోలు తీయాలని నిబంధన పెట్టారని,కానీ కార్మికులు సెల్ ఫోన్ సిగ్నల్ కోసం ఎదురుచూస్తూ ఎండలో ఇబ్బంది పడుతున్నారని,ఫోటో ఆన్లైన్లో అప్లోడ్ చెయ్యడం ఇబ్బంది ఉన్నందున దానిని తొలగించి పాత పద్ధతిలోనే మస్టర్ వేయాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. అదేవిధంగా అర్హులందరికి జాబ్ కార్డులను అందించాలని,రోజుకు 600 రూపాయలు పని కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ వల్లాల వెంకన్న,కో కన్వీనర్ అంగిరేకుల నాగేశ్వరరావు,కెవిపిఎస్ నిడికొండ చంటి,వార్డ్ మెంబర్ గుగులోతు రూపేష్,బొబ్బిలి వెంకన్న,కిషోర్,నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యోగ గెజిటెడ్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని తహసీల్దార్ కు వినతి

**బయ్యారం,ఏప్రిల్ 17. ప్రజా జ్యోతి:**
తెలంగాణ ఉద్యోగ గెజిటెడ్ అధికారులు,ఉపాధ్యాయ,పెన్షనర్స్



జాయింట్ యాక్షన్ కమిటీ ఉద్యోగుల దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న సమస్యలపై బయ్యారం తాహాశీల్దార్ నాగరాజు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు నాయకులు మాట్లాడుతూ పెన్షనర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని,పిఆర్సి నివేదికను తెప్పించుకొని వెంటనే అమలు చేయాలన్నారు. గత కొన్ని రోజులుగా పెండింగ్ లో ఉన్న డిఏ లను మంజురి చెయ్యాలని,ఉద్యోగులు,పెన్షనర్ల బకాయిలన్నీ ఏక మొత్తంలో చెల్లించాలని,ఉద్యోగుల,పెన్షనర్లకు హెల్త్ కార్డులను జారీ చేయాలని, రాష్ట్రంలో ఉన్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ స్కీమ్ పునరుద్ధరణ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుటీఎఫ్ మండల అధ్యక్షులు జి.బాలు నాయక్,టీఎస్ సిపిఎస్ఈయు బయ్యారం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు భానోత్ రవీందర్ నాయక్,దస్తగిరి,టీపీటీఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కిషన్,భవుసింగ్ ట్రైబల్ టీచర్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు అజ్మీరా రూప్లా నాయక్,భద్రు నాయక్,తెలంగాణ పెన్షనర్స్ సంఘ రాష్ట్ర నాయకులు వై.హనుమంత్ ప్రసాద్,మండల ప్రధాన కార్యదర్శి వై.శ్రీనివాస రావు,సునీల్, తావు, ప్రవీణ్,కొలిపాక శ్రీనివాస్,హత్తి రామ్,మండల రెవెన్యూ ఉద్యోగులు పంచాయతీ,జిపిఓ లు, ఉద్యోగులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించండి

**- ఉద్యోగుల విజ్ఞప్తి**



**మరిపెడ,ఏప్రిల్17(ప్రజాజ్యోతి):** తెలంగాణ ఉద్యోగ,గెజిటెడ్ అధికారుల, ఉపాధ్యాయుల,కార్మిక మరియు పెన్షనర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ టీజిఈ జేఏసీపిలుపు మేరకు ఉద్యోగులు తమ దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మరిపెడ మండల తహసీల్దార్‌కు శుక్రవారం వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన ముఖ్యమైన నాలుగు డిమాండ్లను తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ముఖ్యంగా రెండవ వేతన సవరణ సంఘం పిఆర్సిను 51 శాతం ఫిట్‌మెంట్‌తో వెంటనే అమలు చేయాలని,పి.ఆర్.సి కాలాన్ని పొడిగించకుండా జూన్ 2లోపు నివేదిక అమలు చేయాలని డిమాండ్ చేశారు.అలాగే రాష్ట్రంలో పెండింగ్ బిల్లులు భారీగా పేరుకుపోతున్న నేపథ్యంలో రూ.13,000 కోట్ల బకాయిలను ఏకమొత్తంగా విడుదల చేసి రిటైర్డ్ ఉద్యోగులు,పెన్షనర్ల కుటుంబాలకు ఉపశమనం కల్పించాలని కోరారు. ఉద్యోగులు,పెన్షనర్ల ఆరోగ్య కార్డుల అమలులో జాప్యం జరుగుతోందని, కొత్త జునా ఈహెచ్ఎస్ పథకాన్ని మే1నుండి అమల్లోకి తీసుకువచ్చి మెరుగైన వైద్య సేవలు అందించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.ఇక కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (జూూ)ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఞూూ)ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ నాలుగు ప్రధాన డిమాండ్లతో పాటు ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్‌లో ఉన్న 64 సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరుతూ వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు కీసర రమేష్ రెడ్డి, లింగాల మహేష్, నందిగామ జనార్ధనా చారి, గుగులోతు లింగా నాయక్,మహమ్మద్ హఫీజ్, శ్యామ్,రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# ఉద్యోగ ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలన్నీ ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి

**కేసముద్రం, ఏప్రిల్ 17(ప్రజాజ్యోతి):** ఉపాధ్యాయులు ఎంతో కాలం నుంచి ఎదురుచూస్తున్న పిఆర్సి డిఏలు వెంటనే ప్రకటించాలని అలాగే పెండింగ్లో ఉన్న అన్ని సమస్యలు ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్, పి ఆర్ టి యు ప్రధాన కార్యదర్శి బీరం జనార్దన్ రెడ్డి, డిటిఎఫ్ అధ్యక్షులు కీర్తి నాగయ్య, యుటిఎఫ్ అధ్యక్షులు భూక్య శ్రీను, టీ పస్ అధ్యక్షులు రాజు, టి ఆర్ టి యు నాయకులు సత్యనారాయణ లు సంయుక్తంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు కేసముద్రం మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ముందు పెండింగ్ సమస్యల పరిష్కారాన్ని కోరుతూ అన్ని సంఘాల ఉపాధ్యాయులు, మండల పరిషత్ మరియు తహసీల్దార్ కార్యాలయ ఉద్యోగులు భారీ ఎత్తున నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘం నాయకులు గుండు సురేందర్, చీకటి వెంకట్రాంనర్సయ్య, బీరం జనార్దన్ రెడ్డి భూక్య శ్రీను, కీర్తి నాగయ్య, సత్యనారాయణలు రాజు లు మాట్లాడుతూ ప్రభుత్వానికి పలుమార్లు వినతి పత్రాలు సమర్పించినప్పటికీ ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం స్పందించకపోవడం,ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమనిఅన్నారు.ఇప్పటికైనాప్రభుత్వంస్పందించిపెండింగ్‌ల ో ఉన్న పి ఆర్ సి ను వెంటనే అమలు చేయాలని,పెండింగ్ కరువు భత్యం లు తక్షణమే ప్రకటించాలని, సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని,పెండింగ్‌లో ఉన్న




జీపీఫ్ బకాయిలు, మెడికల్ రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలని,రిటైర్ అయ్యే ఉద్యోగులకు అదే రోజున రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందేలా చర్యలు తీసుకోవాలని,ప్రభుత్వ శాఖలలో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ వ్యవస్థను రద్దు చేసి శాశ్వత ప్రాతిపదికన నియామకాలు చేపట్టాలని,కేజీబీవీ ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు అందించాలని,2008 డి ఎ స్సీ కాంట్రాక్ట్ టీచర్లను రెగ్యులర్ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒకవేళ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే తమ న్యాయమైన డిమాండ్ల సాధన కై ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టి పి టి ఎఫ్ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు చీకటి వెంకట్రాం నర్సయ్య తో పాటు టిపిటిఎఫ్ కేసముద్రం మండల శాఖ ప్రధాన కార్యదర్శి నరసింహ రాజు, బి మదన్మోహన్, యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి కళ్యాణ్ కుమార్, టిపిటిఎఫ్ సీనియర్ నాయకులు, స్టేషన్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు బండెల రాజు, టిపిటిఎఫ్ మండల కార్యదర్శులు వీసం నర్సయ్య, ఊట్కూరు ప్రణయ్ కుమార్, అరుణ్ కుమార్, మేరుగు శ్రీనివాస్, రాజన్న,నర్సింహా స్వామి ముదిగిరి సదయ్య, జి శ్రీనివాస్, బొల్లెద్దు చందర్, టి రమేష్ , అప్పాల నాగరాజు, రామ్ చందర్ కే . శ్రీనివాస్, సొరం సుధాకర్, కపిల్,కత్తి శ్రీశైలం, పి ఆర్ టి యు సభ్యులు కుర్రా హరినాథ్, విజయ్,నాయుడు,కే.రమేష్. డిటిఎఫ్ డి సి గంగుల శ్రీనివాస్, యుటిఎఫ్ సభ్యులు బద్రా సింగ్,భద్రు, స్వప్న, మండలంలోని పలు శాఖలకు చెందిన ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ సహజం

**- జడ్పీ సీఈఓ పురుషోత్తం**

**మరిపెడ,ఏప్రిల్17(ప్రజాజ్యోతి):** ఉద్యోగ విరమణ ప్రతి ఉద్యోగికీ సహజ ప్రక్రియేనని జడ్పీ సీఈఓ డి. పురుషోత్తం అన్నారు. మరిపెడ మండలంలోని ఎల్లారిగూడెం గ్రామ ప్రాథమిక పాఠశాలలో స్వీపర్‌గా దీర్ఘకాలం విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందిన గుగులోతు వెంకన్నకు గురువారం ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన జడ్పీ సీఈఓ డి.పురుషోత్తం మాట్లాడుతూ..ప్రభుత్వ సేవలో పనిచేసిన ప్రతి ఉద్యోగి



సమాజానికి విలువైన సేవలు అందిస్తారని పేర్కొన్నారు.వెంకన్న తన విధుల్లో నిబద్ధతతో పనిచేసి అందరికీ ఆదర్శంగా నిలిచారనికొనియాడారు.ఈకార్యక్రమంలో వెంకన్న దంపతులను పూలమాలలు వేసి, శాలువాలతో ఘనంగా సన్మానించారు.అనంతరం సహచరులు ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ భావోద్వేగంగా మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, సూపరిండెంట్ యాకూబ్,స్థానిక సర్పంచ్ బానోతు శాంతి,ఉపసర్పంచ్ మాలు,పంచాయతీ కార్యదర్శి నాజియా,వెంకన్న కుటుంబ సభ్యులు, సహచర ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# అంకితభావంగల ఉపాధ్యాయుడు రాయలు



**తొర్రూరు, ఏప్రిల్ 17 ( ప్రజా జ్యోతి ):** అంకితభావంగల ఆదర్శ ఉపాధ్యాయుడు రాయలు అని ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య అన్నారు.స్థానిక ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు తాళ్లూరి రాయలు ఇటీవల అకాలంగా మృతి చెందగా శుక్రవారం డివిజన్ కేంద్రంలో బాధిత కుటుంబాన్ని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ కమిటీ ప్రతినిధులు పరామర్శించారు. సతీమణి సరస్వతి, కుమారుడు శరత్ చంద్రను పరామర్శించి మండలంలోని ఉపాధ్యాయుల సహకారంతో రూ.1,10,500 లక్షల ఆర్థిక సాయం అందించారు.ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ... పేద బిడ్డల అభ్యున్నతికి పాటుపడిన అంకితభావం గల ఉపాధ్యాయుడు రాయలు అని, అనారోగ్య సమస్యలు వెంటాడుతున్న సెలవు పెట్టకుండా పాఠశాలకు హాజరయ్యేవాడని గుర్తు చేశారు. పేద బిడ్డల మోముల్లో విద్యా వెలుగులు ప్రసరింప చేయాలని కలలుగన్న ఆదర్శ ఉపాధ్యాయుడు రాయలు అని కొనియాడారు.మృతుడి కుటుంబానికి విద్యాశాఖ అండగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం నుండి రావాల్సిన అన్ని రకాల ప్రయోజనాలు అందే విధంగా సహకరిస్తామని హామీనిచ్చారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు తుమ్మ వెంకటేశ్వర్లు, జెల్లా లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు పులి ముత్తిలింగం, జనార్దన్ కొలుపుల శ్రీనివాస్ చంద్రమౌళి రఫీ, కృష్ణ, రమేష్, నాగ మల్లయ్య, సురేందర్, చైతన్య, యాకయ్య, మల్లేష్, భాస్కర్, రమేష్, దర్గా హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరసన

**తొర్రూరు, ఏప్రిల్ 17 ( ప్రజా జ్యోతి ):** టీజీఈ జెఎసి రాష్ట్ర కార్యవర్గంలో తీసుకున్న నిర్ణయం మేరకు దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న ప్రధాన డిమాండ్ల పరిష్కారానికై టీజీఈ జెఎసి నిర్ణయించిన కార్యాచరణలో భాగంగా శుక్రవారం నల్లబ్యాడ్జీలతో తొర్రూరు ఆర్డీవో కార్యాలయం ముందు నిరసన ప్రదర్శన చేపట్టిన అనంతరం ఆర్డిఓ కు వినతిపత్రంశీ సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన టీజీఈ జేఏసీ నాయకులు ప్రభుత్వం వెంటనే స్పందించి పిఆర్సిని అమలు చేయాలని, హెల్త్ కార్డులను అమలు చేయాలని, సిపిఎస్ రద్దు చెసి ఓపిఎస్ ను పునరుద్ధరించాలని,పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని, ఉద్యోగ విరమణ ప్రయోజనాలను వెంటనే చెల్లి చాలని డిమాండ్ లతో కూడిన నిరసన ప్రదర్శన చెసి తొర్రూర్ తహశీల్దార్ శ్రీనివాస్, తొర్రూర్ ఆర్డిఓ గణేష్ కు వినతి పత్రాలను అందచేశారు.ఈ కార్యక్రమం లో టిజిఈ జేఏసీభాగస్వామ్య సంఘాల నాయకులు ఇట్టే సోమిరెడ్డి, సూరం ఉపేందర్ రెడ్డి, నాగ మల్లయ్య, నాగరాజు, తిరుమలేష్, చశీంద్ర మౌళి,కొండం జనార్దన్, కొలుపుల శ్రీనివాస్, ముత్తి లింగం,రఫీ, చైతన్య, బొమ్మెర కృష్ణ,మెరుగు రమేష్,భోగ సంపత్, స్వామి, పెన్షనర్స్ సంఘ నాయకులు యాకుబ్, శ్రీనివాస్ రెడ్డి, విజయ్ కుమార్, ఇబ్రహీం, వీర సోములు, అశోక్, శ్రీనివాసా చార్యులు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



# మీనాక్షి నటరాజన్‌ని కలిసిన పెరుమాండ్ల చరణ్ గౌడ్

**-మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా అవకాశం కలిపించాలి -పెరుమాండ్ల చరణ్ గౌడ్**



**కేసముద్రం, ఏప్రిల్ 17(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి, మాజీ ఎన్ఎస్‌యూఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు పెరుమాండ్ల చరణ్ గౌడ్ తనకి మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా అవకాశం కల్పించాలని కోరుతూ హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో తన ప్రతినిధి పత్రాన్ని ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ కి శుక్రవారం నాడు సమర్పించారు. ఆయనతో పాటు ఎన్ఎస్‌యూఐ జాతీయ ప్రధాన కార్యదర్శి అనులేఖ బూసఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 14 సంవత్సరాలుగా చరణ్ గౌడ్ పార్టీ కోసం చేసిన కృషిని, ఎన్ఎస్‌యూఐ మరియు యువజన కాంగ్రెస్‌లో వివిధ బాధ్యతలను నిర్వహించిన విషయాన్ని అనులేఖ బూస మీనాక్షి నటరాజన్ కి వివరించారు. ముఖ్యంగా మహబూబాబాద్ జిల్లాలో విద్యార్థి ఉద్యమాలు, యువజన సమస్యలు, నిరుద్యోగం, సామాజిక న్యాయం వంటి అంశాలపై తాను నిరంతరం పోరాటం చేసిన విషయాన్ని తెలిపారు. అలాగే గత బీఆర్ఎస్ ప్రభుత్వ విధానాలకు, కేంద్ర బీజేపీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక నిర్ణయాలకు వ్యతిరేకంగా పార్టీ తరఫున పోరాడి అనేక కేసులు ఎదుర్కున్న విషయాన్ని వివరించారు. ఈ మేరకు మీనాక్షి నటరాజన్ ఆయన రాజకీయ ప్రయాణం, పార్టీ పట్ల అంకితభావం, సామాజిక సేవల గురించి తెలుసుకొని అభినందించారు. పార్టీకి దీర్ఘకాలంగా సేవలందిస్తున్న నాయకులకు తగిన గుర్తింపు దక్కేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లుమహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవికి పెరుమాండ్ల చరణ్ గౌడ్ వంటి యువ నాయకుడిని నియమిస్తే, జిల్లా విద్యా, గ్రంథాలయ అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని అభిప్రాయపడ్డారు.

# దాహం తీర్చని చేతి పంపులు

**కనుమరుగు అవుతున్న చేతి పంపులు**

**ప్రభుత్వ లక్షల సొమ్ము వృథా.. పట్టించుకోని సంబంధిత అధికారులు**



**కొత్తగూడ ఏప్రిల్ 17 ప్రజాజ్యోతిః** ఒకప్పుడు పల్లెల్లో ఎక్కడ చూసినా గటగటలాడే చేతి పంపులే కనిపించేవి. బాటసారులు, ప్రయాణికులు ఎండవేళల్లో సేద తీరాలన్నా, దాహం తీర్చుకోవాలన్నా ఈ చేతి పంపులే వారికి ప్రధాన ఆధారం. కానీ నేడు పరిస్థితి తలకిందులైంది. నాడు ప్రజల దాహం తీర్చిన ఆ పంపులన్నీ నేడు నిరాదరణకు గురై మోడువారి కనిపిస్తున్నాయి. ప్రజల తాగునీటి అవసరాల కోసం ప్రభుత్వం లక్షలాది రూపాయలు వెచ్చించి గ్రామాల్లోని వీధి వీధినా చేతి పంపులను ఏర్పాటు చేసింది. అయితే సరైన నిర్వహణ లేకపోవడం, చిన్నపాటి మరమ్మతులకు గురైనప్పుడు వాటిని పట్టించుకునే నాథుడు కరువవడంతో ఇవన్నీ ఇప్పుడు తుప్పు పట్టి పనికిరాకుండా పోయాయి. కొన్నిచోట్ల భూగర్భ జల మట్టం తగ్గడం వల్ల నీరు రావడం లేదు, మరికొన్ని చోట్ల కేవలం 'వాషర్లు' పోవడం లేదా పైపులు దెబ్బతినడం వల్ల ఇవి నిరుపయోగంగా మారాయి. గ్రామాల్లో పనుల నిమిత్తం తిరిగే కూలీలు, సుదూర ప్రాంతాల నుండి వచ్చే బాటసారులు ఈ చేతి పంపులు పనిచేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వేసవి కాలం సమీపిస్తున్న తరుణంలో ఈ సమస్య మరింత తీవ్ర రూపం దాల్చుతోంది. ఒకప్పుడు దాహం వేస్తే ఎక్కడో ఒకచోట చేతి పంపు ఉండేది. ఇప్పుడు ఊరంతా తిరిగినా ఒక్క చుక్క నీరు వచ్చే పంపు కనిపించడం లేదు. ప్రభుత్వం పెట్టిన డబ్బులన్నీ బూడిదలో పోసిన పన్నీరులా మారాయి అని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు సంబంధిత శాఖ అధికారులు వెంటనే స్పందించి, గ్రామాల్లో సర్వే నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు. పని చేయని చేతి పంపులకు అవసరమైన మరమ్మతులు చేసి, వాటిని తిరిగి వినియోగంలోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నారు. ముఖ్యంగా తక్కువ ఖర్చుతో బాగుపడే పంపులను కూడా గాలికొదిలేయడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని గ్రామస్తులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా యంత్రాంగం కదిలి, ఎండలు ముదరక ముందే ఈ చేతి పంపులకు 'జీవం' పోయాలని పల్లె జనం కోరుకుంటున్నారు.

# ఎమ్మెల్యే సాక్షిగా రాద్ధాతం చేసింది దుర్గారెడ్డి

**-సర్పంచ్ ఎన్నికల్లో ఓటమిని జీర్ణించుకోని దుర్గారెడ్డి**

**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఏప్రిల్ 17ః** నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి సాక్షిగా రాదంతం చేసింది బిఆర్ఎస్ నాయకుడు దుర్గారెడ్డి అని సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు, సర్పంచుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షులు చంద్రం కృష్ణ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సమావేశంలో సర్పంచులకు కుర్చీలు వేయకుంటే అధికారులకు సమాచారం అందిస్తే సరిపోతుందని కానీ సమావేశమే ఆపాలని రాద్ధాంతాన్ని మొదలు పెట్టింది ఎవరని ఎమ్మెల్యే సునీత రెడ్డి వాదిస్తున్న వినకుండా సమావేశాన్ని ఆపి రాద్ధాంతం చేసింది. గాక అసత్య ప్రచారాలు చేయడం సరికాదని ఎమ్మెల్యే సునీత రెడ్డి ఇతర రాజకీయ పార్టీలన్న గౌరవమేనని ఉద్దేశపూర్వకంగా రాద్ధాంతం చేస్తే అది వేరేలా ఉంటుందని ఆయన మండిపడ్డారు. ఇటీవల జరిగిన ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల సమావేశంలో కుర్చీల వ్యవహారం వివా దానికి దారి తీసిన ఘటనపై . బీఆర్ఎస్ నాయకుడు దుర్గారెడ్డి కౌడిపల్లి స్థానిక సర్పంచ్ ప్రోటోకాల్ ప్రకారం సభాస్థలిపై కూర్చోవడం జీర్ణించుకోలేక సమావేశం ఆపి రాద్ధాంతం చేసి ఇప్పుడు అసత్య ప్రచారాలు చేయడం ఎంతవరకు సమంజసం అని మండిపడ్డారు. సమావేశంలో జరిగిన ఉద్రిక్త పరిస్థితులను పెద్దలు సర్దిచెప్పే ప్రయత్నం చేసినప్పటికీ, అసలు గొడవకు కారణం ఎవరు అన్నది అక్కడున్నవారికి మీ పార్టీ నాయకులకు తెలవదా అని అన్నారు. దుర్గారెడ్డి కావాలనే అసత్య ప్రచారాలు చేస్తున్నారని, సమావేశంలో జరిగిన వాస్తవాలు అందరికీ తెలుసని పలువురు. ఎమ్మెల్యే సునీత రెడ్డి సమక్షంలోనే ఈ ఘటన చోటుచేసుకున్న నేపథ్యంలో ఎమ్మెల్యే సునీత రెడ్డి మౌనం ఎందుకు వహించారు.

# సీబీఎస్ఈ భోధనకు అనుమతి పొందిన ఆర్యభట్ట స్కూల్



**తొర్రూరు, ఏప్రిల్ 17 ( ప్రజా జ్యోతి ):** తొర్రూరు డివిజన్ కేంద్రంలోని మహబూబాబాద్ రోడ్డులో ఉన్న ఆర్యభట్ట స్కూల్ అధికారికంగా అనుమతి లభించిందని పాఠశాల కరస్పాండెంట్ మధుకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం పాఠశాల ఏర్పాటు చేసి సమావేశంలో మధూకర్ రెడ్డి మాట్లాడుతూ ఈ మేరకు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ నుండి ఈ పాఠశాలకు అప్లికేషన్ ను మంజూరు చేస్తూ గత రెండు రోజుల క్రితం సర్టిఫికెట్ జారీ అయిందన్నారు. ఈ పాఠశాలకు 3630662 అఫిలియేషన్ నంబర్ వచ్చిందన్నారు. ఈ పాఠశాలలో 9వ తరగతి వరకు సీబీఎస్ఈ పాఠ్యాంశాలను బోధిస్తుందని, ఇంగ్లీష్ మాధ్యమంలో బోధన ఉంటుందని తెలిపారు. తొర్రూరు ఆర్యభట్ట విద్యాసంస్థలో విద్యా ప్రమాణాలు పెంపొందించాలన్న ఉద్దేశంతో సీబీఎస్ఈ విధానంలో విద్యార్థులకు బోధన చేయడం జరుగుతుందన్నారు. తొర్రూరులో మా పాఠశాల సీబీఎస్ఈ అనుమతి లభించడంతో విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు దోహదపడుతుందన్నారు. పాఠశాలలో అన్ని రకాల సౌకర్యాలతో, ల్యాబ్ లు, క్రీడ మైదానాలు విశాలమైన తరగతి గదులు వంటి వసతులతో ఉన్నాయని, తగిన అర్హతలు గల బోధనా సిబ్బంది కూడా ఉన్నందువల్ల విద్యార్థులకు ఉన్నత స్థాయి విద్యను అందించేందుకు ఈ పాఠశాలల్లో సీబీఎస్ఈ బోధనకు అనుమతించాలని కోరగా అనుమతులు వచ్చినట్లు తెలిపారు. వచ్చే ఏడాది సీబీఎస్ఈ బోధన పదవ తరగతి వరకు ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ నేలకుర్తి రోజా, వైస్ ప్రిన్సిపాల్ రామ్మూర్తి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రతిభకు వేదికగా 'సాధన

**పటాన్ చెరు/ప్రజాజ్యోతిః** లలిత, ప్రదర్శన కళల విభాగం విద్యార్థుల ప్రతిభను ప్రతిష్ఠాత్మకంగా వెలికితీసే 'సాధన--2026' కార్యక్రమం శుక్రవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం డ్యాన్స్ స్టూడియోలో ఉత్సాహభరితంగా జరిగింది. స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ పరిధిలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ కళాత్మక నైపుణ్యాలను అద్భుతంగా ఆవిష్కరించారు. సెమిస్టర్ చివరి ప్రాక్టికల్ పరీక్షలలో భాగంగా నిర్వహించిన ఈ ప్రదర్శనల్లో కర్ణాటక సంగీతం, భరతనాట్యం, కూచిపూడి, థియేటర్, లలిత కళలలోని మైనర్, ఓపెన్ ఎలెక్టివ్ కోర్సుల విద్యార్థులు పాల్గొన్నారు. వారు తమ అభ్యాసాన్ని ప్రతిబింబించేలా ఆకట్టుకునే ప్రదర్శనలతో ప్రేక్షకులను మెప్పించారు. కూచిపూడి విభాగానికి డాక్టర్ వై. లలిత సింధూరి, వైష్ణవి ప్రతివాది మార్గదర్శకత్వం వహించగా, భరతనాట్యం ప్రదర్శనలకు అంజు అరవింద్ శిక్షణ అందించారు. థియేటర్ ఆర్ట్స్ విభాగాన్ని డాక్టర్ శ్యామ్ ప్రకాష్ నాయకత్వం వహించగా, కర్ణాటక సంగీత విద్యార్థులకు మృదురవళి దర్భ మార్గనిర్దేశం చేశారు. మృదంగంపై చంద్రకాంత్, వయోలిన్‌పై వాసు అందించిన ప్రత్యక్ష సంగీతం కార్యక్రమానికి మరింత శోభను చేకూర్చింది. ప్రతి ప్రదర్శనలో విద్యార్థుల శ్రమ, సృజనాత్మకత, భావ వ్యక్తీకరణ స్పష్టంగా కనిపించాయి. నాట్య కదలికలు, సంగీత రాగాలు, నాటక ప్రదర్శనలు ప్రేక్షకులను ముగ్ధులను చేశాయి. ముఖ్యంగా కూచిపూడి, భరతనాట్యం విభాగాల ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి విద్యార్థులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై అభినందనలు తెలిపారు. ప్రతిభను ప్రోత్సహిస్తూ, విద్యార్థుల కళాత్మక ఎదుగుదలకు 'సాధన--2026' వేదికగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా, భారతీయ సంప్రదాయ కళలను సంరక్షించడంలో కీలక పాత్ర పోషిస్తాయని వారు పేర్కొన్నారు.